# చైతన్యం

సంకల్ప బలం


సామాజిక విలువల మాసపత్రిక

జూన్ 2024

రు. 20/-



## ముచ్చటగా మూడోసారి





# నూతన ముఖ్యమంత్రులు




శ్రీ రాం చరణ్ మాఝీ
(ఒడిశా)



శ్రీ ప్రేమ సింగ్ తమంగ్
(సిక్కిం)



శ్రీ పేమ ఖండు
(అరుణాచలప్రదేశ్)




వ్యవస్థాపక సంపాదకురాలు

తీగవరపు శాంతి

# చైతన్యం
సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

జూన్ 2024

సంపుటి -13 సంచిక - 9


## ఈ సంచికలో....


సంపాదకీయం 4

పదిహేడవ లోక్ సభ 6

కేంద్ర మంత్రివర్గం 10

సహాయమంత్రులు (స్వతంత్రహోదా) 16

సహాయమంత్రులు 17

తెలంగాణ నుంచి లోక్ సభకు... 23

ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్ సభకు... 26

ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గం 30

అట్టహాసంగా తెలంగాణా శతాబ్ది.. 34

సంభాషణ సంస్కృతం 37

పరస్పరజ్ఞులు 41

మీడియా మొఘల్ రామోజీ 45

మీరేమంటారు? 47

మన తెలుగు భాష 48



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాలు 2024

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు: కాంగ్రెస్-8 స్థానాలు, బిజెపి- 8 స్థానాలు, బి ఆర్ ఎస్ సున్నాకు పరిమితమైంది

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనకు ఈ ఫలితాలు రెఫరెండం అని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కి 38 శాతం ఓట్లు రాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో 42 శాతానికి పెరిగిందన్నారు. ఇక 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ 3 స్థానాలు గెలుచుకోగా.. ఈ సారి 8 స్థానాలను కైవసం చేసుకున్నామన్నారు. తమ అభ్యర్థులు ఓడిపోయిన మరో 8 స్థానాల్లో భారీగా ఓట్లు రాబట్టుకున్నామన్నారు. . ఓట్ల శాతం పెంచుకోవడం ద్వారా తమ పరిపాలన బాగుందని తెలిసిందన్నారు. ఓట్లు, సీట్లు పెంచి ప్రజలు తమను ఆశీర్వదించారు అని చెప్పారు.

### ఏపీ చంద్రబాబు కూటమి విజయం

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వెల్లడయ్యాయి. 'వై నాట్ 175' అంటూ ఎన్నికల్లో దిగిన అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ అనూహ్య రీతిలో ఓటమి మూటగట్టుకుంది. వైసీపీని ఓడించటమే లక్ష్యంగా బరిలోకి దిగిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి.. ఏకంగా 165 సీట్లు గెలుచుకుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపొందడం పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు అభినందనలు తెలిపారు రేవంత్. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇరు రాష్ట్రాల మధ్య సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు రేవంత్. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగిస్తూ.. సమస్యలను పరిష్కరించు కుంటూ అభివృద్ధి పథం వైపు సాగుదామని ఆకాంక్షించారు.

### అట్టహాసంగా మోదీ... మూడోసారి ప్రమాణ స్వీకారం

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మరోసారి విజయం సాధించింది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని అయ్యి హ్యాట్రిక్ కొట్టారు . తద్వారా ఆయన తొలి ప్రధాని నెహ్రూ రికార్డు సమం చేశారు . అయితే ఎన్డీఏకు 400 స్థానాలకు పైగా వస్తాయని, విజయం సాధిస్తుందని బీజేపీ వేసుకున్న అంచనాలు తప్పాయి. మిత్రపక్షాల సాయంతోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వంలో మిత్రపక్షాలు కీలకం . ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి ఇండి కూటమి సత్తా చాటింది. ప్రధానంగా యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో బీజేపీకి గట్టిపోటీ ఇవ్వడం జరిగింది .

### లోక్ సభ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రధాని మోదీ తొలి స్పందన

ప్రధాని నరేంద్ర మోదీ కి ఢిల్లీ లోని బిజెపి ప్రధాన కార్యాలయంలో ఘన స్వాగతం లభించింది . ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ , వరుసగా మూడోసారి అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తన తల్లి చనిపోయిన తరువాత జరిగిన తొలి ఎన్నికల ని , దేశ వ్యాప్తంగా మాతృ మూర్తులు , సోదరీమణులు తనకు తల్లి లేని లోటు ను తెలియనివ్వలేదు అని అన్నారు . గత పదేళ్లుగా చేస్తున్న మంచి పనులను కొనసాగిస్తామన్నారు . బిజెపి విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో ఒక పోస్ట్ షేర్ చేశారు బీజేపీ కి ప్రజలు అద్భుతమైన విజయాన్ని అందించారన్నారు ప్రధాని మోదీ. తెలంగాణలో తమ సీట్ల సంఖ్య రెట్టింపయ్యిందన్నారు. మోదీ. గుజరాత్,చత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్,ఢిల్లీలో క్లీన్‌స్వీప్ చేశామన్నారు. ఏపీ,ఒడిశా ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మోదీ. ఏపీలో చంద్రబాబు అద్భుత ఫలితాలు సాధించారని అభినందించిన మోదీ.. ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

లోక్ సభ ఎన్నికల ఫలితాలు ఇలా.. మొత్తం 543 , ఎన్డీఏ కూటమి – 292 (బీజేపీ -240), ఇండి కూటమి -232 (కాంగ్రెస్ -99), ఇతరులు -17

ఏపీ ఎన్నికల ఫలితాల్లో కూటమి ప్రభంజనం: ఎన్డీఏ కూటమి --164(టీడీపీ --135, జనసేన 21,బీజేపీ 8) వైసీపీ --1

### అట్టహాసంగా మోదీ... మూడోసారి ప్రమాణ స్వీకారం

భారతదేశానికి మూడోసారి ప్రధాని గా మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీ లోని రాజ్ భవన్ వద్ద మోదీ కేబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మొత్తం ఏడు దేశాల అధినేతలు హాజరయ్యారు. మొత్తం 8,000 మందికి పైగా ప్రత్యేక అతిథులుగా హాజరు అయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నాగబాబు, బండి సంజయ్, కిషన్ రెడ్డి పలువురు హాజరయ్యారు. ఇక భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ నేతలు, అతిరథ మహారథుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీతో ప్రమాణ స్వీకారం చేయించారు. 2014లో మోదీ తొలిసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. 2019 లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. పార్టీకి చేసిన సేవల్ని పరిగణలోకి తీసుకుని కిషన్ రెడ్డి, సంజయ్ లకు బాధ్యతలు అప్పగించిన మోదీ. .. తొలిసారిగా తెలంగాణాకు రెండు కేంద్ర మంత్రి పదవులు ., కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్. ఇక కిషన్ రెడ్డి: కఠోర శ్రమ, అంకిత భావంతో పని చేస్తే , ఏదైనా సాధించ వచ్చని గంగాపురం కిషన్ రెడ్డి నిరూపించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా గెలిచి, ప్రజల వాడిగా పేరు తెచ్చుకున్న కిషన్ రెడ్డిని మరోసారి కేంద్ర మంత్రి పదవి వరించింది.

### ట్యాంక్ బండ్ పై ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం రాత్రి ట్యాంక్ బండ్ పై అత్యంత ఘనంగా జరిగాయి. ఉదయం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. వర్షం వస్తున్నా కూడా ఆవిర్భావ వేడుకలు కొనసాగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ సీపీ రాధా కృష్ణన్ హాజరవ్వగా, ఆయనతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన వివిధ స్టాల్లను పరిశీలించారు. ఉత్సవాల్లో భాగంగా కళాకారుల నృత్యాలు, ఆటపాటలు ఆకట్టుకోగా, ఈ వేడుకల్లో పూర్తిగా తెలంగాణ గీతాన్ని వినిపించారు. జయ జయహే తెలంగాణ గేయం 135 నిమిషాల పూర్తి వెర్షన్ విడుదల చేశారు. గేయ రచయిత అందెశ్రీ సంగీత దర్శకుడు కీరవాణి లను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ ఉత్సవాలు తిలకించడానికి ప్రజలు భారీగా తరలి

వచ్చారు. దాంతో ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. లైటింగ్ తో పాటు భారీగా ఎల్ ఇడి స్క్రీన్స్ ఏర్పాటు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలను నిర్వహించారు. ఐతే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ సొంతంగా తెలంగాణ భవన్‌లో వేడుకలు జరుపుకుంది. నేటితో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనే అంశం ముగిసిపోయింది. అందువల్ల హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాదు. అది కేవలం తెలంగాణ రాజధాని మాత్రమే.

రామోజీరావుకు ఈ నెల 14న గాన సభలో పాత్రికేయుల సంతాప సభ

ఈనాడు సంస్థల అధినేత దివంగత రామోజీరావు సంతాప సభ ఈ నెల 14 శుక్రవారం ఉదయం 10. 30 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో జరగింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మీడియా రంగంలో...రామోజీరావు సేవలు మరువలేనివి. రామోజీరావు పేరిట అవార్డు నెలకొల్పాలి అని ప్రభుత్వానికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి. మీడియా రంగంలో అగ్రగామిగా నిలిచిన దివంగత రామోజీరావు ఉన్నత విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించిన అక్షర యోధుడని పలువురు సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాల నేతలు కొనియాడారు. దివంగత రామోజీ రావు సేవలు మీడియా రంగం లోనే కాక , అనేక రంగాలలో ఎంతో ఎత్తుకు ఎదిగి ఎందరికో ఆదర్శంగా నిలిచారు . వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ , కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు తగిన ధైర్యాన్ని ఇవ్వాలని చైతన్య సంకల్పబలం కోరుకుంటోంది .

ఏపీలో ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం --- అసెంబ్లీ సమావేశాలు

ఏపీ సీఎం చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలో అడుగుపెట్టారు. వైకాపా నేతలు తీవ్రంగా కించపరచడం తో సీఎం గానే మళ్ళీ అడుగు పెడతానని 2021 లో ఆయన శపథం చేశారు. అది జూన్ 21 శుక్రవారం నెరవేరింది. ఏపీ శాసనసభలో లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అచ్చెం నాయుడు, వంగలపూడి అనిత, నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, నిమ్మకాయల చిన్నరాజప్ప తదితరులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మిగతా సభ్యుల చేత కూడా ప్రమాణస్వీకారం చేయించారు. 172 మంది శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయగా, మిగిలిన ముగ్గురు శనివారం చేసారు. శుక్రవారం స్పీకర్ గా చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడి, రెండో రోజు కూడాఅసెంబ్లీ సమావేశాలు నిర్వహించడం జరిగింది .

వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం చేసిన అనంతరం జగన్ సభలో ఉండకుండా ఛాంబర్ కు వెళ్ళిపోయారు. రావడం కూడా అసెంబ్లీ గేటు వెనుక నుంచి ప్రాంగణంలోకి వచ్చారు.

జూన్ 24 నుంచి జులై 3 వరకు పార్లమెంట్ సమావేశాలు: కిరణ్ రిజిజు!

తొలి మూడు రోజులు కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, లోక్ సభలో వారి సభ్యత్వాన్ని ధృవీకరించడం వంటి కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఇక ఇదే సమావేశాల్లో లోక్ సభ స్పీకర్‌ను కూడా ఎన్నుకోనున్నట్లు రిజిజు స్పష్టం చేశారు. ట్విట్టర్ వేదికగా కేంద్ర మంత్రి పార్లమెంట్ సమావేశాల గురించి సమాచారం అందించారు. ఇక రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి జూన్ 27న ప్రసంగిస్తారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఇక 264 వ రాజ్యసభ సమావేశాలు కూడా జూన్ 27న ప్రారంభమవుతాయని తెలిపారు. లోక్ సభ ఎన్నికల తర్వాత జరగనున్న తొలి పార్లమెంట్ సమావేశాలు జులై 3న ముగియనున్నట్లు ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

జూన్ 27న రాష్ట్రపతి ప్రసంగం తర్వాత ప్రధాని మోదీ తన మంత్రి మండలిని పార్లమెంట్‌కు పరిచయం చేయనున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఉభయ సభల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టనుండగా ప్రధాని మోదీ సమాధానమిస్తారని భావిస్తున్నారు.

నీట్ కౌన్సిలింగ్ వాయిదాకు సుప్రీం నిరాకరణ

నీట్ రద్దు చేసి .. మళ్ళీ నిర్వహించాలి--- యువజన సంఘాల నిరసన

వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్ -- యూజీ ప్రవేశ పరీక్ష 2024 పేపర్ లీక్ అయ్యిందని తేలడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ క్రమంలో పరీక్ష రద్దు చేసి, మళ్ళీ నిర్వహించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. నిర్వహణే సరిగా లేదు. తీవ్ర నిర్వహణ లోపాలున్నాయి. ఎన్ టి ఏనిబంధనల ప్రకారం పరీక్ష గదిలో రెండు కెమెరాలు ఉండాలని, కొన్ని చోట్ల లేవని గుర్తించారు. దీనికి సంబంధించి, తాజాగా దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మాసనం కౌన్సిలింగ్ ప్రక్రియను వాయిదా వేసేందుకు నిరాకరించింది. నీట్ కౌన్సిలింగ్ ప్రక్రియ జులై మొదటి వారంలో మొదలుకానుంది. తాజాగా దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలని, ఎన్ టి ఏ కు నోటీసులు జారీ చేసింది.

గ్రాడ్యుయేట్ అయితే నేరుగా గ్రీన్ కార్డు ... ట్రంప్

అమెరికా కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విదేశీ విద్యార్థులకు నేరుగా గ్రీన్ కార్డు ఇవ్వాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు. ఎన్నికల ప్రచారంలో వలస విధానంపై తరచూ విరుచుకుపడే ఆయన నోటి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.



కొత్త ప్రభుత్వాలు వ్యర్థాల నివారణకు , కాలుష్య నివారణకు కృషి చేయాలి. ప్రజల విద్య వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. విద్యా విధానంలో మార్పులు తీసుకు వస్తూ, మన దేశంలో వారి జ్ఞానం ఉపయోగపడేటట్లు చూడవలసిన బాధ్యత ముఖ్యంగా ప్రభుత్వాల మీద ఉంది. పరిశ్రమలు స్థాపించి, అందరికీ పని కల్పించి, దాని ద్వారా మాత్రమే వారి జీవనోపాధి కలిగేటట్లు చూడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే అనడంలో సందేహం లేదని విశ్లేషకుల విశ్లేషణ. ముఖ్యంగా దేశ రక్షణకు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజా నాయకులంతా, సేవా దృక్పథంతో ప్రజలకు అండగా ఉండాలని, ఉంటారని, నూతన ప్రభుత్వాలకు అభినందనలు తెలుపుతోంది మీ చైతన్యం సంకల్పబలం.

సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# పదిహేడవ లోక్ సభ


64.2 కోట్ల వోటర్లు, అందులో 31.2 కోట్లమంది మహిళా వోటర్లు, 8000 కి మించిన అభ్యర్థులు, ప్ర-పంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం అయిన భారతదేశపు సాధారణ ఎన్నికలు - ఈ అపూర్వ ఘట్టం పూర్తి అయిన తర్వాత వోట్ల లెక్కింపు జూన్ 4 వ తేదీన జరిగింది. జూన్ 6 వ తేదీన, ఈ ఎన్నికల ఫలి-తాలను దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు శ్రీ గ్యానేష్ కుమార్ మరియు ఎస్ ఎస్ సంధు లు భారత్ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముకు సమర్పించారు.



ఈ సందర్భంగా రాష్ట్రపతి దేశ ప్రజల తరపున ఎన్నికల కమిషనర్ల, ఇతర అధికారుల సేవలను కొ-నియాడారు. ముఖ్యంగా కోట్లాది వోటర్లను ఇంత మహత్తర కార్యంలో భాగస్వామ్యం అయినందుకు అభినందించారు.

ఈ ఎన్నికలలో బి జే పి కి 240 సీట్లు రాగా, ఆ పార్టీ సారధ్యంలోని ఎన్ డి ఎ కూటమికి 293 సీట్లు దక్కాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కు 99 సీట్లు రాగా, ఆ పార్టీ సారధ్యంలోని ఇండియా కూటమికి 240 సీట్లు దక్కాయి.

**జూన్ 8 వ తేదీన ఎన్ డి ఎ కూటమి ఎంపి లందరూ పాత పార్లమెంట్ భవనంలో సమావేశమయ్యి శ్రీ నరేంద్ర మోదీని తమ నాయకునిగా ఎన్నుకున్నారు. మోదీ పేరును శ్రీ రాజ్ నాథ్ సింగ్ ప్రతిపాదించగా, శ్రీ చంద్రబాబు నాయుడు, శ్రీ నితీష్ కుమార్, శ్రీ నితిన్ గడ్కరి మున్నగువారు సమర్ధించారు. నాయకునిగా ఎన్నికైన తర్వాత శ్రీ మోదీ భారత దేశ రాజ్యాంగానికి ప్రణమిల్లారు.**





అనంతరం ఎన్ డి ఎ ముఖ్య నేతలందరూ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును కలిసి మోదీని తమ నాయకునిగా ఎన్నుకున్న నిర్ణయాన్ని ఆమెకు విన్నవించారు. ఆ తర్వాత రాష్ట్రపతి శ్రీ మోదీని ఆహ్వా-నించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆమె శ్రీ మోదీకి 'దహి-చీనీ' తినిపించి తమ అభినందనలను అందజేశారు.





ఆ తర్వాత శ్రీ మోదీ సీనియర్ నేతలైన శ్రీ అద్వానీని, శ్రీ మురళి మనోహర్ జోషీని కలిసి వారి ఆశీ-స్సులు అందుకున్నారు.






# కేంద్ర మంత్రివర్గం

శ్రీ నరేంద్ర మోదీ
ప్రధానమంత్రి



## కేంద్రమంత్రులు



శ్రీ రాజ్ నాథ్ సింగ్
రక్షణ శాఖ మంత్రి



శ్రీ అమిత్ షా
హోం, సహకారం శాఖల మంత్రి



శ్రీ నితిన్ గడ్కరీ
రహదారి రవాణా, జాతీయ రహదారులు



శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా
వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం
,ఎరువులు, రసాయనాలు




శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్
వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి




శ్రీమతి నిర్మలా సీతారామన్
ఆర్థిక, కార్పోరేట్ వ్యవహారాలు



శ్రీ సుబ్రహ్మణ్యం జైశంకర్
విదేశీ వ్యవహారాలు



శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్
విద్యుత్, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం



శ్రీ హెచ్ డి కుమారస్వామి
ఉక్కు, భారీ పరిశ్రమలు



శ్రీ పీయూష్ గోయల్
వాణిజ్యం, పరిశ్రమ



శ్రీ ధర్మేంద్ర ప్రధాన్
విద్యా శాఖ



శ్రీ జీతన్ రాం మాంఝీ
సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు



శ్రీ రాజీవ్ రంజన్ సింగ్
పంచాయతీరాజ్, మత్స్య, పాడి, పశుసంవర్ధనం



శ్రీ సర్బానంద సోనోవాల్
నౌకాశ్రయాలు, నౌకాయానం, జలరవాణా



శ్రీ వీరేంద్ర కుమార్
సామాజిక న్యాయం, సాధికారత



శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు
పౌర విమానయానం



శ్రీ ప్రహ్లాద్ వెంకటేష్ జోషి
వినియోదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధనం



శ్రీ జుయల్ ఓరం
గిరిజన వ్యవహారాలు



శ్రీ గిరిరాజ్ సింగ్
జౌళి శాఖ



శ్రీ అశ్వినీ వైష్ణవ్
రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐ టి




శ్రీ జ్యోతిరాదిత్య సింధియా

కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాభివృద్ధి, టెలికాం



శ్రీ భూపేంద్ర యాదవ్

పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పులు



శ్రీ గజేంద్రసింగ్ షెకావత్

పర్యాటకం, సాంస్కృతిక



శ్రీమతి అన్నపూర్ణాదేవి

మహిళా శిశు సంక్షేమం



శ్రీ కిరణ్ రిజిజు

పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాలు



శ్రీ హర్ దీప్ సింగ్ పూరి

పెట్రోలియం, సహజ వాయువు



శ్రీ మన్ సుఖ్ మాండవీయ
కార్మిక, ఉపాధి, యువజన, క్రీడలు



శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి
బొగ్గు, గనులు



శ్రీ చిరాగ్ పాశ్వాన్
ఆహారశుద్ధి పరిశ్రమలు



శ్రీ సి ఆర్ పాటిల్
జలశక్తి

# సహాయ మంత్రులు (స్వతంత్ర హోదా)



శ్రీ రావ్ ఇంద్రజిత్ సింగ్
గణాంకాలు, కార్యక్రమాల అమలు, ప్రణాళిక(స్వతంత్ర), సంస్కృతి శాఖలు



శ్రీ జితేంద్ర సింగ్
శాస్త్ర సాంకేతికం, భూవిజ్ఞానం(స్వతంత్ర), ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది శిక్షణ వ్యవహారాలూ, అనుఇన్ధనమ్, అంతరిక్షం



శ్రీ అర్జున్ రాం మెఘ్ వాల్
న్యాయం(స్వతంత్ర), పార్లమెంటరీ వ్యవహారాలు



శ్రీ ప్రతాప్ రావ్ గణపతిరావ్ జాదవ్
ఆయుష్(స్వతంత్ర), వైద్య, ఆరోగ్యం



శ్రీ జయంత్ సింగ్ చౌదరి
నైపుణ్యాభి వృద్ధి(స్వతంత్ర), విద్య

# సహాయ మంత్రులు



శ్రీ జితిన్ ప్రసాద

వాణిజ్యం, పరిశ్రమలు



శ్రీపాద యశోనాయక్

ఇంధనం, పునరుత్పాదక విద్యుత్తూ



శ్రీ పంకజ్ చౌదరి

ఆర్థిక



శ్రీ క్రిషన్ పాల్

సహకారం



శ్రీ రామ్ దాస్ అఠావలె

సామాజిక న్యాయం, సాధికారత



శ్రీ రామ్ నాథ్ ఠాకూర్

వ్యవసాయం, రైతు సంక్షేమం




శ్రీ నిత్యానంద రాయ్
హోమ్ శాఖ



శ్రీమతి అనుప్రియా పటేల్
వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాలు



శ్రీ వి సోమన్న
జల్ శక్తి, రైల్వే



శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్
గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్లు



శ్రీ ఎస్ పి సింగ్ బఘేల్
మత్స్య, పాడి, పశుసంవర్ధకం, పంచాయతీరాజ్



శ్రీమతి శోభా కరంద్లాజే
ఎం ఎస్ ఎం ఈ, కార్మిక, ఉపాధి



శ్రీ శ్రీ కీర్తి వర్ధన్ సింగ్
పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పులు, విదేశాంగ వ్యవహారాలు



శ్రీ బీ ఎల్ వర్మ
వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, సామాజిక న్యాయం, సాధి-కారత




శ్రీ శాంతనూ ఠాకూర్
పోర్టులు, నౌకాయానం, జలరవాణా



శ్రీ సురేశ్ గోపి
పెట్రోలియం, సహజవాయువు, పర్యాటకం



శ్రీ ఎల్ మురుగన్
సమాచార ప్రసారం, పార్లమెంటరీ వ్యవహారాలు





శ్రీ అజయ్ టాంటా
రహదారి రవాణా, జాతీయ రహదారులు



శ్రీ బండి సంజయ్
హోమ్ శాఖ



శ్రీ కమలేశ్ పాశ్వాన్
గ్రామీణ అభివృద్ధి



శ్రీ భగీరథ్ చౌదరి
వ్యవసాయం, రైతు సంక్షేమం



శ్రీ సతీష్ చంద్ర దూబే
బొగ్గు, గనులు



శ్రీ సంజయ్ సేథ్
రక్షణ శాఖ



శ్రీ రవ్ నీత్ సింగ్ బిట్టూ
ఆహారశుద్ధి పరిశ్రమలు, రైల్వే



శ్రీ దుర్గాదాస్ ఉయికే
గిరిజన వ్యవహారాలు



శ్రీ రక్షా నిఖిల్ ఖడ్సే
యువజన వ్యవహారాలు, క్రీడలు



శ్రీ సుఖాంత మజుందార్
విద్య, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి



శ్రీ సావిత్రి ఠాకూర్
మహిళ, శిశు సంక్షేమం



శ్రీ టోకన్ సాహు
గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి



శ్రీ రాజ్ భూషణ్ చౌదరి
జల శక్తి



శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ
భారీ పరిశ్రమలు, ఉక్కు



శ్రీ హర్ష్ మల్హోత్రా
కార్పొరేట్ వ్యవహారాలు, రహదారి
రవాణా, జాతీయ రహదారులు



శ్రీమతి నిముబెన్ జయంతి భాయి బాంభ ణియా
వినియోగదారుల వ్యవహారాలు,ఆహారం, ప్రజా-
పంపిణీ



శ్రీ మురళీధర్ మొహోల్
సహకారం, పౌర విమానయానం



శ్రీ జార్జ్ కురియన్
మైనార్టీ వ్యవహారాలు, మత్స్య, పాడి, పశు సంవర్థకం



శ్రీ పబిత్ర మార్గరీటా
విదేశీ వ్యవహారాలు, జౌళి శాఖ

# తెలంగాణ నుంచి లోక్ సభకు ఎన్నికైనవారు



శ్రీ గోదం నగేష్ (బి జె పి )

ఆదిలాబాద్



శ్రీ గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్)

పెద్దపల్లి



శ్రీ బండి సంజయ్ (బిజెపి)

కరీంనగర్



శ్రీ ధర్మపురి అరవింద్ (బిజెపి)

నిజామాబాద్



శ్రీ మాధవనేని రఘునందనరావు (బిజెపి)

మెదక్



శ్రీ ఈటల రాజేందర్ (బిజెపి)

మల్కాజిగిరి



శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి (బిజెపి)

సికింద్రాబాద్



శ్రీ కొండా విశ్వేశ్వరరెడ్డి (బిజెపి)

చేవెళ్ళ



శ్రీమతి డి కె అరుణ (బిజెపి)

మహబూబ్ నగర్



శ్రీ కుందూరురఘువీర్(కాంగ్రెస్)

నల్గొండ



శ్రీ మల్లు రవి (కాంగ్రెస్)

నాగర్ కర్నూల్



శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్)

భువనగిరి



శ్రీమతి కడియం కావ్య (కాంగ్రెస్)
వరంగల్



శ్రీ పోరిక బలరాం నాయక్ (కాంగ్రెస్)
మహబూబాబాద్



శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి (కాంగ్రెస్)
ఖమ్మం



శ్రీ సురేష్ కుమార్ శేట్కర్ (కాంగ్రెస్)
జహీరాబాద్



శ్రీ అసదుద్దీన్ ఒవైసీ (ఎ ఐ ఎం ఐ ఎం )
హైదరాబాద్

# ఆంధ్ర ప్రదేశ్ నుండి లోక్ సభకు ఎన్నికైనవారు



శ్రీ సి ఎం రమేష్ (బి జె పి)
అనకాపల్లి



శ్రీమతి దగ్గుపాటి పురందరేశ్వరి (బి జె పి)
రాజమహేంద్రవరం



శ్రీ భూపతిరాజు శ్రీనివససవర్మ (బి జె పి)
నరసాపురం



శ్రీ కేశినేని శివనాథ్ (టి డి పి)
విజయవాడ



శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (జనసేన)
కాకినాడ



శ్రీ వల్లభనేని బాలశౌరి (జనసేన)
మచిలీపట్నం



శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు (టి డి పి)
చిత్తూరు



శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు (టి డి పి)



శ్రీ భరత్ మతుకుమిల్లి (టి డి పి)
విశాఖపట్నం



శ్రీ కలిసెట్టిఅప్పలనాయుడు (టి డి పి)
విజయనగరం



శ్రీ జి ఎం హరీష్ (టి డి పి)
అమలాపురం



శ్రీ పుట్టా మహేష్ కుమార్ (టి డి పి)
ఏలూరు



శ్రీ లావు కృష్ణదేవరాయలు (టి డి పి)
నరసరావుపేట



శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ (టి డి పి)
గుంటూరు



శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి (టి డి పి)
ఒంగోలు



శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్(టి డి పి)
బాపట్ల



శ్రీ బస్తిపాటి నాగరాజు (టి డి పి)
కర్నూలు



శ్రీమతి బైరెడ్డి శబరీ (టి డి పి)
నంద్యాల



శ్రీ బి కెపార్థసారధి (టి డి పి)
హిందూపూర్



శ్రీ ఎ జి లక్ష్మినారాయణ వాల్మికి (టి డి పి)
అనంతపూర్



శ్రీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి (టి డి పి)
నెల్లూరు



శ్రీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి (వై ఎస్ ఆర్ సి పి) రాజంపేట



శ్రీమతి గుమ్మా తనుజారాణి (వై ఎస్ ఆర్ సి పి) అరకు



శ్రీ వై ఎస్ అవినాష్ రెడ్డి (వై ఎస్ ఆర్ సి పి) కడప



శ్రీ మద్దిల గురుమూర్తి (వై ఎస్ ఆర్ సి పి) తిరుపతి

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన మంత్రివర్గం



శ్రీ నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి, లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్, జి ఎ డి



శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్
ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, ,సైన్స్ అండ్ టెక్నాలజీ, అడవులు, గ్రామీణాభివృద్ధి



శ్రీమతి వంగలపూడి అనిత
హోం శాఖ



శ్రీ నారా లోకేష్
ఐ టి, మానవ వనరుల శాఖ, ఎలక్ట్రాని-క్స్ అండ్ కమ్యూనికేషన్స్



శ్రీ కింజరాపు అచ్చేన్నాయుడు
వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధకం, డెయిరీ డవలప్మెంట్, మత్స్య



శ్రీకొల్లు రవీంద్ర
గనులు, ఎక్సైజ్



శ్రీ నాదెండ్ల మనోహర్
ఆహారం, పౌర సరఫరాలు



శ్రీ పొంగూరు నారాయణ
మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డవలప్మెంట్



శ్రీ సత్యకుమార్ యాదవ్
ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, మెడికల్ ఎడ్యుకేషన్



శ్రీ నిమ్మల్ రామానాయుడు,
జలవనరుల అభివృద్ధి



శ్రీ ఎన్ ఎం డి ఫరూక్
మైనారిటీ, న్యాయం



శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి
దేవాదాయ



శ్రీ పయ్యావుల కేశవ్
ఆర్థిక, ప్రణాళిక, కమ్మర్షియల్ టాక్స్, శాసనసభ వ్యవహారాలు



శ్రీ అనగాని సత్యప్రసాద్
రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్



శ్రీ కోలుసు పార్థసారథి
గృహనిర్మాణం, ఐ అండ్ పిఆర్



శ్రీ డోలా బాలవీరాంజనేయస్వామి
సాంఘిక సంక్షేమం, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ



శ్రీ గొట్టిపాటి రవికుమార్
విద్యుత్



శ్రీ కందుల దుర్గేశ్
పర్యాటకం, సాంస్కృతికం



శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి
స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం



శ్రీ బి సి జనార్దన్ రెడ్డి
రహదారులు, భవనాలు



శ్రీ టి జి భరత్
పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్



శ్రీమతి ఎస్ సవిత
బి సి సంక్షేమం, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్



శ్రీ వాసంశెట్టి సుభాష్
కార్మిక, ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీసెస్



శ్రీ కొండపల్లి శ్రీనివాస్
ఎం ఎస్ ఎం ఇ, సేర్ప్, ఎన్ ఆర్ ఐ, ఏమ్పవర్మెంట్



శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
రవాణా, యువజన సర్వీసులు, క్రీడలు

# అట్టహాసంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు



---2024 భారతదేశం యొక్క 28వ రాష్ట్రమైన తెలంగాణ, జూన్ 2, 2014 న స్థాపించబడింది. ఆంధ్ర ప్రదేశ్ వెలుపల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రజల సహకారాని-కి గుర్తుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది. తెలంగాణలోని 30 జిల్లాలు జాతీయ జెండాను ఎగురవేసి ఈ దినోత్సవా-న్ని పురస్కరించుకుని. వేడుకలు ఘనంగా నిర్వహించుకుం టున్నారు . తెలంగాణ ఆవిర్భావ సంబురాలు ... ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యే-కతను సంతరించుకుంటున్నాయి . తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2 తో పదేళ్లు అయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది . తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి నేటితో (2024 జూన్ 2) పదేళ్లు పూర్తి అయింది . ఈ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించింది . తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన పార్టీగా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు . ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా, మాజీ సీఎం కేసీఆర్ సహా పలువురు ప్రముఖులు, ఉద్యమకారులకు ఆహ్వానాలు అందించారు. అయితే అనారోగ్యం కారణంగా సోనియా వేడుకలకు హాజరు కాలేదని తెలిసిందే. ఇక తాము ఈ కార్యక్రమంలో పాల్గొనబోమని కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి దశాబ్ద కాలం పూర్తయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు బానిసత్వాన్ని భరించరని వ్యాఖ్యానించారు.సికింద్రాబాద్‌లోని






పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, దశాబ్ది వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులు అర్పించారు.తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను నిజం చేసిన నాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను రేవంత్ రెడ్డి విడుదల చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.
తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం వికారాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఎంతో అట్టహాసం-గా నిర్వహించారు. పట్టణ, మండల కేంద్రాలతో పాటు గ్రామగ్రామాన ప్రభుత్వ , పంచాయతీ కార్యాలయాలు, పాఠశా-లల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం, చిత్రపటాల వద్ద నివాళులర్పించి , తమ తెలంగాణభక్తిని చాటుకున్నారు . వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్లలో కలెక్టర్లు నారాయణరెడ్డి, గౌతమ్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అదనపు కలెక్టర్లు, ఎమ్మె-ల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. అమరవీరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించారు ట్యాంక్





బండ్ పై ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు  తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం రాత్రి ట్యాంక్ బండ్ పై అత్యంత ఘనంగా జరిగాయి .  ఉదయం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి.  వర్షం వస్తున్నా కూడా ఆవిర్భావ వేడుకలు కొనసాగాయి . ఈ వేడుకలకు  ముఖ్య అతిధిగా  రాష్ట్ర గవర్నర్ సీపీ రాధా కృష్ణన్ హాజరవ్వగా , ఆయనతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి , సీఎస్ శాంతి కుమారి , మంత్రులు ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు .. ఉత్సవాల్లో భాగంగా కళాకారుల  నృత్యాలు , ఆటపాటలు ఆకట్టుకోగా , ఈ వేడుకల్లో పూర్తిగా తెలంగాణ గీతాన్ని వినిపించారు. జయ జయహే తెలంగాణ గేయం 135 నిమిషాల పూర్తీ  వెర్షన్ విడుదల చేసారు  . గేయ రచయితా  అందెశ్రీ సంగీత దర్శకుడు కీరవాణి లను  ఘనంగా సత్కరించారు . సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ ఉత్సవాలు తిలకించడానికి ప్రజలు భారీగా వచ్చారు . దాంతో  ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి . లైటింగ ్‌తో పాటు భారీగా ఎల్ ఇడి స్క్రీన్స్ ఏర్పాటు చేశారు .  రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఐతే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ సొంతంగా తెలంగాణ భవన్‌లో వేడుకలు జరుపుకుంది.ఆ రోజుతో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనే అంశం ముగిసిపోయింది. అందువల్ల  హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాదు. అది కేవలం తెలంగాణ రాజధాని మాత్రమే.

---

## తెలంగాణపార్లమెంట్ ఎన్నికల్లో విజయ భేరి

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలుకాంగ్రెస్-8 బీజేపీ-8 స్థానాలు కైవసం సున్నాకు పరిమితమైన బీఆర్ఎస్ ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ ఘన విజయం సాధించారు. 78 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు.ఖమ్మం పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం సాధించారు. ఆయన 4.56 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారు.నల్గొండ  పార్లమెంట్ స్థానంలో రఘువీర్ రెడ్డి విజయం సాధించారు. ఆయనకు తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధికంగా 5.51 లక్షలకు పైగా మెజార్టీ వచ్చింది.భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి 1.95 లక్షలకు పైగా మెజార్టీతో విజయ పతాకం ఎగుర వేశారు. వరంగల్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్ది కడియం కావ్య 2.02 లక్షల ఓట్లకుపైగా మెజార్టీ సాధించారు.మహబూబాబాద్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3.24 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారు.జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్ది సురేష్ షెట్కార్ 45 వేలకుపైగా మెజార్టీతో విజయం  సాధించారు.నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి 79,182 ఓట్ల మెజార్టీతో విజయ దుంధుభి  మోగించారు.నిజామాబాద్‌లో భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 1.13 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందారు.కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ 2.12లక్షలకు పైగా ఓట్లతో విజయం  సాధించారు.పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.30 లక్షలకు పైగా మెజార్టీతో విజయం-మహబూబ్‌నగర్ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 4500 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. మెదక్‌లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు విజయకేతనం ఎగురవేశారు. సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి (బీజేపీ) విజయం  సాధించారు.మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఘన విజయం సాధించారు.చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం  సాధించారు.హైదరాబాద్ స్థానంలో ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ విజయం సాధించారు. ■

# సంభాషణ సంస్కృతం



దుర్గాప్రసాదరావు

**Lesson-10**

**Unit-1**

भविष्यत्काल: / భవిష్యత్కాలం / **Future Tense**

**(స:/సా) పఠిష్యతి (తౌ/తే) పఠిష్యత: ( తే/తా:) పఠిష్యంతి**

(स:) पठिष्यति - ( तौ ) पठिष्यत: - (ते) पठिष्यन्ति

**(త్వం ) పఠిష్యసి (యువాం) పఠిష్యథ: ( యూయం) పఠిష్యథ**

(त्वम्) पठिष्यसि - (युवाम् ) पठिष्यथ: - (यूयम् ) पठिष्यथ

**(అహం) పఠిష్యామి (ఆవాం) పఠిష్యావ: (వయం) పఠిష్యామ:**

(अहम्) पठिष्यामि- (आवाम्) पठिष्याव: - (वयम्) पठिष्याम:

भविष्यत्काल: ప్రథమపురుష ఏకవచన -ద్వివచన -బహువచనాలు

**Future Tense III person singular, dual and plural**

(स: / सा ) पठिष्यति = **He /she will read**

(तौ / ते) पठिष्यत: = **They two will read**

(ते/ता: ) पठिष्यन्ति= **They all will read**

भविष्यत्काल: మధ్యమపురుష ఏకవచన -ద్వివచన -బహువచనాలు

**Future Tense II person singular, dual and plural**

(त्वम्) पठिष्यसि= **You will read**

(युवाम् ) पठिष्यथ:= **You two will read**

(यूयम् ) पठिष्यथ= **You all will read**

भविष्यत्काल: ఉత్తమ పురుష ఏకవచన -ద్వివచన -బహువచనాలు

**Future Tense I person singular-dual and plural**

(अहम्) पठिष्यामि= **I will read**

(आवाम्) पठिष्याव:= **We two will read**

( वयम्) पठिष्याम: = **We all will read.**

**ఈ క్రింది సర్వనామ పదాలను క్రియాపదాలను జత చేసి వాక్యాలు తయారు చెయ్యండి .**

| **Singular number** | **plural number** |
|---|---|
| स:/सा | ते / ता: |
| बालक: | बलाका: |
| बालिका | बालिका: |
| भवान् | भवन्त: |
| भवती | भवत्य: |
| /\|\ | /\|\ |

| | |
|---|---|
| **1.**पठिष्यति **(చదువును)** | पठिष्यन्ति **(చదువుదురు )** |
| **2.**लेखिष्यति **(వ్రాయును )** | लेखिष्यन्ति **(వ్రాయుడురు )** |
| **3.**क्रीडिष्यति **(ఆడును )** | क्रीडिष्यन्ति **(ఆడెదరు)** |
| **4.** द्रक्ष्यति **(చూచును )** | द्रक्ष्यन्ति **(చూచెదరు )** |
| **5.** दर्शयिष्यति **(చూపించును )** | दर्शयिष्यन्ति **(చూపించెదరు)** |
| **6.** वदिष्यति **(చెప్పును )** | वदिष्यन्ति **(చెప్పెదరు )** |
| **7.** गमिष्यति **(వెళ్ళును )** | गमिष्यन्ति **(వెళ్ళెదరు )** |
| **8** पास्यति **(త్రాగును )** | पास्यन्ति **(త్రాగెదరు )** |
| **9.** पाययिष्यति **(త్రాగించును )** | पाययिष्यन्ति **(త్రాగించెదరు)** |
| **10.** नर्तिष्यति **(నృత్యము చేయును )** | नर्तिष्यन्ति |
| **11.** गास्यति **(పాడును )** | गास्यन्ति |
| **12.**प्रक्ष्यति **(అడుగును )** | प्रक्ष्यन्ति |
| **13.**नेष्यति **(తీసుకు వెళ్ళును )** | नेष्यन्ति |
| **14.** आनेष्यति **(తీసుకు వచ్చును )** | आनेष्यन्ति |
| **15.** पोषयिष्यति **(పోషించును)** | पोषयिष्यन्ति |

`16. मापयिष्यति కొలుచుట (scaleతో} मापयिष्यन्ति
17. तोलयिष्यति బరువుచూచుట तोलयिष्यन्ति
18. ज्ञापयिष्यति జ్ఞాపకం చేయుట ज्ञापयिष्यन्ति
19. प्रक्षालयिष्यति (శుభ్రముచేయును ) प्रक्षालयिष्यन्ति
20. करिष्यति (చేయును) करिष्यन्ति
21. दास्यति (ఇచ్చును ) दास्यन्ति
22. पूजयिष्यति (పూజించును) पूजयिष्यन्ति

ఈ క్రింది వాక్యాలను సంస్కృతంలో వ్రాయండి .

1. A boy will read a book / బాలుడు పుస్తకము చదువును
2. A girl will write a letter /బాలిక ఉత్తరము వ్రాయును
3. His father will bring books / అతని తండ్రి పుస్తకములు తీసికొని వచ్చును
4. My mother will go to temple and pray to God / నా తల్లి గుడికి వెళ్లి దేవుని ప్రార్థించును
5. We go to the library and bring books/ మేము గ్రంథాలయమునకు వెళ్లి పుస్తకములు తెచ్చెద-ము
6. They will go home and drink milk/ వారు ఇంటికి వెళ్లి పాలు త్రాగెదరు
7. I and my sister will eat food / నేను నా సోదరి అన్నము తినెదము
8. Teacher will take the students to library/అధ్యాపకుడు విద్యార్థులను గ్రంథాలయమునకు తీసుకోని పోవును.
9. My father and mother will come to my school/ మా అమ్మ నాన్న మా బడికి వచ్చెదరు
10. I shall go home and eat food/ నేను ఇంటికి వెళ్లి అన్నము తిందును .

Unit – 2 च = చ ( మరియు / కూడ) and /also/ more over/ for/but etc.,

राम: वनं गतवान् सीता च गतवती || రాముడు వనములకు వెళ్ళెను సీత కూడ వెళ్ళెను .

स: संस्कृतं न केवलं वदति लिखति च = అతడు సంస్కృతం మాట్లాడడమే కాదు వ్రాయగలడు కూడ.

स: न केवलं पठति किन्तु पाठयति च = అతడు చదవడమే కాదు బోధనకూడ చేయగలడు.

सा क्षीरं तक्रं च विक्रीणाति = she sells milk and butter milk also.

Unit-3 संबोधनम् (Vocative case)

ఎవరినైనా పిలిచేటప్పుడు ఈ విధంగా పిలువవలెను .

पुत्र:------------हे पुत्र ! हेपुत्रौ ! हे पुत्रा:

कवि:----------हे कवे !     हे कवी          हे कवय:

भानु: ----------हे भानो   हे भानू          हे  भानव:

महिला ------हे महिले   हे महिले          हे महिला :

पुत्री--- हे  पुत्रि !   हे पुत्र्यौ:  हे पुत्र्य:

मित्रम् --- हे मित्र ! -- हे मित्रे -- हे मित्राणि

**గమనిక :- మిత్ర శబ్దం స్నేహితుడు అనే అర్థంలో నపుంసకలింగంలో ఉంటుంది .**
**ఒకవేళ పుంలింగంలో మిత్ర: అని ఉంటే ఆపదానికి సూర్యుడు అని అర్థం .**
**మనం సంబోధనలో** भो---अयि – हे **అనే పదాలు కూడ వాడుకోవచ్చు . ఉదా :--**
भो पुत्र---अयि पुत्र **ముదలైనవి .**

**Unit-4** अत: **(అత:) = అందువలన as / because / that is why/so/ so that**

मम बुभुक्षा नास्ति अत: अन्नं न खादामि = **నాకు ఆకలి లేదు అందువల్ల అన్నం తినను . I don't take food as I am not hungry.**
दीप : नास्ति अत: स: न पठति | **దీపం లేదు అందువల్ల అతడు చదవడం లేదు.**
**There is no light that is why he is not reading.**
अद्य कळाशालाया: विराम: अत: सा चलनचित्रं पश्यति = **నేడు కాలేజికి సెలవు , అందువల్ల ఆమె సినిమా చూస్తోంది. There is holiday for college so she viewing cinema.**

**SANSKRIT SLOKA : – 10. ఇది కంఠస్థం చెయ్యండి .**

एकाकी  जायते जन्तु:  एकाकी म्रियते तथा |
स्वेनैव ह्यनुभूयेते  स्वकृते सुकृतदुष्कृते ||

**ఏకాకీ జాయతే జంతు: ఏకాకీ మ్రియతే తథా**
**స్వేనైవ హ్యనుభూయేతే స్వకృతే సుకృతదుష్కృతే**
**( రచయిత:-  డాక్టర్ . ధూళిపాల అర్కసోమయాజి )**
**ప్రతిజీవి ఒంటరిగానే జన్మిస్తుంది . ఒంటరిగానే మరణిస్తుంది . తాను చేసిన పాపపుణ్యముల ఫలితం తానే స్వయంగా అనుభవిస్తుంది**

# పరస్పరజ్ఞులు

**ఎలక్ట్రాన్**



రామవరంలో స్థాపితమైన మెగా ఇండస్ట్రీస్ అనే భారీ యంత్ర నిర్మాణ సంస్థనుంచి బదిలీ మీద రామారావు అనే సాంకేతిక నిపుణుడు సోమవరంలో ఉన్న అదే సంస్థకు ముఖ్యమైన అనుబంధంగా ఉండే మరో స్థావరంలో చేరాడు. ఈ బదిలీ ఆపుచేయించుకొందామని ఎంతో ప్రయత్నించి విఫలుడైపోయాడు. దానికి కారణాలు లేకపోలేదు. సోమవరం శాఖ అధికారి రాజారావూ, రామారావూ బి.టెక్. వరకూ సహాధ్యాయులు. ఎమ్.టెక్ పరీక్షలో రామారావు ప్రథమ శ్రేణిలో ప్రథముడిగా ఉత్తీర్ణుడయి మెగా ఇండస్ట్రీస్ లో అర్హత ఆధారంగా వారి పరిశోధనా విభాగంలో చేరాడు. రాజారావు బి.టెక్ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణుడయినతర్వాత చదువు ఆపేసి, రెండు సంవత్సరాలు పైలా పచ్చీసుగా తిరిగి, అదే మెగా ఇండస్ట్రీస్ లో తెరవెనుక ఆసరాలతో ఎంపిక అయ్యాడు. రామారావు జ్ఞానఖని. నిదానస్తుడు. యంత్రనిర్మాణంలో మార్పులను సూచించి, నాణ్యతా ప్రమాణాలను పెంచగల పరిశోధనా చతురుడు. అయితే రాజారావు మాటలగని. కార్యశూరుడు. అవసరమైతే నియమ నిబంధనలను అనుకూలంగా విశ్లేషించి, అతిక్రమించి, ఉత్పత్తి లక్ష్యాలని సాధించగల సత్తాగలవాడు. వందలాది ఉద్యోగులు పనిచేసే సంస్థల్లో కార్యనిర్వహణా భారాన్ని సమర్థవంతంగా మోయడానికి రాజారావు లాంటి లక్షణాలు అవసరం. అదేకాక రాజారావు మెగా ఇండస్ట్రీస్ అధినేత స్నేహితుడికి పాత్రుడు. ఈ సంగతి బాహ్యం కాకుండా రాజారావు జాగ్రత్తలు వహించాడు. ఈ కారణంగా రాజారావు అతి త్వరలోనే రెండు మూడు మెట్లు ఎక్కి సోమవరం శాఖ ఆధిపత్యం వహించే స్థితికి చేరుకొన్నాడు.

"మీ సంస్థ పరిశోధనా, యంత్ర రూపకల్పనా విభాగం ఇక్కడ రామవరంలోనే ఉంది. అయిదేళ్ళ క్రితం వరకూ మీరు తయారుచేస్తున్న యంత్రాలలో మార్పులు సూచించి, యంత్ర సంక్లిష్టతను సుగమం చేసి, నిర్మాణవ్యయం 15 శాతం తగ్గించడానికి కారణభూతుడనైయ్యాను. మా పరిశోధనా విభాగాధిపతికి జీతం పెంచి పదోన్నతి కల్పించారు. నేను పెదవి కదపలేదు. నిరాశ చెందలేదు. దేశంలోని ఎన్నో సాంకేతిక సంస్థలు తమ అవసరాలు చెప్పి తగు యంత్రాలని తయారుచేయమని వస్తున్న అభ్యర్థనల్ని మీరు మా విభాగానికి పంపిస్తున్నారు. అ దస్త్రాలన్నీ నా బల్లమీదకు చేరుతున్నాయి. నా దృష్టి వాటిమీదనే కేంద్రీకరించాను. పాతికశాతం అభ్యర్థనలకి అప్పుడే యంత్రరూపకల్పన చేయగల ప్రాతిపదికలను తయారు చేశాను. ఇవన్నీకూడా మన మెగా ఇండస్ట్రీస్ సంస్థ వ్యాపారవృద్ధికి పనిచేస్తాయి. ఈ తరుణంలో యంత్ర విడిభాగాలను సమకూర్చి, యంత్రాలను పంపిణీ చేసే సోమవరం మార్కెటింగ్ శాఖకు బదిలీ చెయ్యడం మీకు భావ్యం కాదు!"

"మాకున్న కారణాలు మాకున్నాయి. మీ జీతభత్యాలని అక్కడి మీ సమర్థతకి అనుగుణంగా పెంచడం జరుగుతుంది. అందుచేత సోమవరం ఎసెంబ్లీ యూనిట్ కి బదిలీ చేయడం జరిగింది. మా నిర్ణయాన్ని మార్చేది లేదు, మీరు వెళ్లితీరాలి," అన్నాడు అధినేత.

రామారావుకి కదలక తప్పలేదు. పెట్టుబడిదారీ సంస్థల్లో ఒకరి-

కిచ్చే జీతభత్యాలు రెండోవారికి తెలియవు. చాలా సందర్భాలలో విభాగాధిపతులకంటే కిందివారిలో ప్రజ్ఞాపాటవాలు కలిగినవారికి ఎక్కువ జీతాలు యిచ్చే సంస్థలు ఎన్నో ఉంటాయి. రాజారావు రామారావుకు ఘనమైన స్వాగతమిచ్చాడు. రామారావుని ఆర్భాటంగా తన విభాగాధిపతులకందరికీ పేరుపేరునా పరిచయం చేశాడు. వాస్తవానికి రామారావు యంత్ర రూపకల్పన చేస్తున్న సమయంలోనే విడిభాగాల కూర్పుని గురించి వివరణాత్మకమైన పద్ధతుల్ని సూచించాడు. వాటికి అనుగుణమైన వీడియోలు తయారు చేశాడు. ఆ కారణంగా తనకిక్కడ ఏ విధమైన పనీ ఉండదు. తను ఈ ఎసెంబ్లీ యూనిట్ లో ఏం పనిచేయాలి, ఏ విధమైన దిశానిర్దేశం చేయాలి, ఏ రకమైన సహకారామందించాలి అన్న విషయాలు రామారావు అవగాహనకి రాలేదు. తన్ను బదిలీచేస్తున్నప్పుడు అధినేత తన విధుల గురించి చెప్పలేదు. ఇతరత్రా చేసేది ఏమీ లేక రామారావు ఎసెంబ్లీ షెడ్లలోని కర్మచారులతో పరిచయాలు చేసుకుంటూ, వారి పని తీరుని పరిశీలిస్తూ, అవసరమైన చోట అడిగితేనే సలహాలిస్తూ కాలం గడపసాగాడు. వారం తర్వాత ఓ రోజున రాజారావు రామారావుని పిలిచి, “రామం, ఈ సోమవరం పొలిమెరల్లో ఉన్న రైతు బంధు రైస్ మిల్లర్స్ వారి యంత్రాలలో ఏదో లోపమొచ్చి నాలుగు రోజులనుంచి ఉత్పత్తి ఆగిపోయిందట. ఓ సారి వెళ్ళి వారి సమస్య ఏదో తెలుసుకొని, పరిష్కారం చేసి రా!” అన్నాడు. రామారావుకి బాధాకరమనిపించింది. ఎన్నో సంక్లిష్టమైన పారిశ్రామిక యంత్రరూపకల్పనలు చేసిన తన్ను ఒక రైసు మిల్లు యంత్రాలని బాగు చేయడానికి ఒక మెకానిక్ లా పంపిస్తున్నాడన్నమాట! రామారావు తన అసౌకర్యాన్ని నవ్వుగా మార్చుకొని, కంపెనీ కారులో అక్కడికి పోయాడు. మిల్లు యజమాని చెప్పిన సమస్యలు విని, పరిస్థితి గమనించి రామారావు వారి ధాన్యాగారాన్ని చూసి, అక్కడక్కడనుంచి ఒక్కొక్క బస్తాని తీయించి మొత్తంమీద ఓ అరడజను బస్తాల ధాన్యాన్ని గుమ్మరించమన్నాడు. ఆ ధాన్యంలో చిన్న చిన్న కంకర రాళ్ళు కనబడ్డాయి. “వీటిమూలాన మీ మిల్లు యంత్రాలలో ఉన్న తిరగలి రాళ్ళు పాడైపోయుంటాయి . అంతే కాక అధికమైన రాపిడి కారణంగా యంత్రాలలోని శక్తివాహక పళ్లచక్రాలు దెబ్బతిన్నాయనిపిస్తోంది.” అని, దగ్గరుండి రెండు ధాన్యం మరల్నివిప్పించాడు. తన అనుమానం నిజమే అయిందని లోన అనుకొంటూ, యజమానికి చూపించాడు. ”మీ దగ్గర అదనపు విడిభాగాలున్నాయా?” అని ప్రశ్నించాడు రామారావు. “మాదగ్గర ఇప్పుడు రెండు యంత్రాలకు సరిపడ్డ విడి భాగాలున్నాయి. మా ఈ మిల్లులో పది యంత్రాలు ఉన్నాయి. అన్నీపడుకొన్నాయి. ఇప్పుడే మా మెకానిక్ ని పంపించి స్టోర్ రూమ్ నుంచి ఉన్న విడిభాగాలు తెప్పిస్తాను,” అన్నాడు మిల్లు యజమాని. . “సరే ఉన్న వాటిని తీసుకు రండి. ముందస్తుగా ఈ రెండింటినీ బాగు చేసి చూద్దాం.”అన్నాడు రామారావు. మెకానిక్ కామేశం ఇద్దరు మనుషులను తీసుకొని వెళ్ళాడు. “ధాన్యంలో ఉన్న రాళ్ళనీ , మట్టి బెడ్డల్నీ, జల్లెడ పట్టడం లేదా?” “మా జల్లెడ యంత్రాన్ని వాడడం మానేసి చాలా రోజులైంది. తుప్పుపట్టి మూల పడుంది,” అన్నాడు యజమాని కాస్త ఇబ్బందిగా మొహం అటు తిప్పి. “సరే,యిద్దరు మనుషుల్ని పెట్టి నాలుగు బస్తాల ధాన్యంలోంచి రాళ్ళనీ, మట్టిబెడ్డల్ని ఏరించండి. లేదా చేటలతో చెరిగించండి.” మిల్లు యజమాని మరో యిద్దర్ని పిలిచి ఆ పని అప్పగించాడు. మెకానిక్ విడి భాగాలతో రాగానే వాటిని ఉపయోగిస్తూ, విడదీసిన ఆ రెండు యంత్రాల్ని బిగింపచేశాడు. పళ్లచక్రాలమధ్య మంద్రంగా లూబ్రికెంట్ గ్రీజ్ పెట్టించాడు. తిరగలి రాళ్ళను మార్పించాడు. రెండు యంత్రాల్నీ నడిపించాడు. అవి నిశ్శబ్దంగా నడిచాయి. ఇద్దరు మనుషుల చేత బాగు చేసిన ధాన్యాన్ని మరలో పోయించాడు. మొదటి పట్టులో చిట్టు వెలువడి

తవుడు పొర బియ్యం, రెండవ పట్టులో తవుడు పొర వీడి తెల్లటి బియ్యం వచ్చాయి. "మీరు ఉన్న పది యంత్రాల లోనూ రెండేసి యంత్రాల చొప్పున విప్పి పరిశీలించి, అవసరమైతే విడిభాగాల్ని మార్చి, నాణ్యత గల గ్రీజ్ ఉపయోగించి, యంత్రాల్ని తిరిగి బిగించి వాడకంలో పెట్టండి. ఆ పైన మరో రెండు యంత్రాలకి విశ్రాంతినిచ్చి ఇవే పరిరక్షణ విధానాల్ని అమలు పర్చండి. ఈ ప్రక్రియని మైంటెనెన్స్ షట్ డౌన్ అంటారు. దీని వలన యంత్రాలు చాలాకాలం మన్నుతాయి. ప్రస్తుతానికి మిగిలిన ఎనిమిదింటికీ మీరు ముఖ్యమైన విడిభాగాల్ని వెంటనే తెప్పించండి. ధాన్యాన్ని మరజల్లెళ్లతో జల్లించిన తర్వాతనే మరలలో పోయండి," అన్నాడు రామారావు. అప్పటికి సాయంత్రమైంది. యజమానీ, కర్మాచారులు ఎంతగానో సంతోషించారు. రామారావుకి వారు అల్పాహారవిందు చేశారు. ఆ తర్వాత రామారావు అందరి సెలవూ తీసుకొని, వెళ్లబోతూ అన్నాడు. "ఏ అవసరమొచ్చినా రాజారావుగారి ద్వారా నాకు కబురు చేయండి." యంత్రాలకు కూడా పరిరక్షణ పథకాలు అమలు పర్చాలనీ, నాణ్యతగల వస్తువులనే వాడాలనీ, మర గరాటులోకి పోయే ధాన్యం శుభ్రంగా ఉండాలనీ రామారావు సౌమ్యంగా పనిలో భాగంగా చేసిన హెచ్చరికలు మిల్లు యజమానిలో చలనం రేకెత్తించాయి.

ప్రభుత్వం తమవద్దనుంచి ఏటా కొన్నివందల టన్నుల బియ్యాన్ని కొనే ఒప్పందం ఉంది. ఆ లక్ష్యాన్ని చేరుకొనే తొందరలో క్రమరీతిలో జరిగే పనులను కప్పదాట్లు వేస్తూ వేగవంతం చేసి ఈ ఉపద్రవం తెచ్చుకొన్నాడు తను. "నీ గురించి మిల్లుయజమాని ఎంతో ఇదిగా చెప్పాడు. అన్యాపదేశంగా నువ్వు హెచ్చరిక చేశావనీ, ఇకముందు తాను నిర్లక్ష్యపు పనులు చేయనని నాకు ఫోన్ చేసి చెప్పాడు,"అన్నాడు రాజారావు. తను చేయించిన పనిని అందరూ మెచ్చుకొన్నారన్న భావన కలిగింది. "ఇంక నన్ను ఇటువంటి పనులకే తోలేస్తావన్న మాట!" అన్నాడు రాజారావు. "చూడు రామం.నువ్వు రామవరం మన సంస్థలో చేరిన తర్వాత చిన్న పరిశ్రమల రంగానికి పది యంత్రరూపకల్పనలు చేశావు. యంత్ర భాగాలన్నీరామవరం ప్లాంట్ నుంచి తయారవుతూ బయటకు రావడం, వాటినిక్కడ సోమవరం ప్లాంట్ లో సమకూర్చి యంత్రరూపంలో మార్కెటింగ్ చేయడం జరిగి పోతోంది.

"నువ్వు రూపకల్పన చేసిన ఆరు యంత్రాలు తయారీకి సిద్ధంగా ఉన్నాయనీ. పరిశ్రమలవారు అడిగినవాటికి ఇంకా ఎన్నింటికో ఏభై శాతం పని పూర్తి చేసావనీ మన యజమాని చెప్పాడు. నీ బాస్ విజయకుమార్ ఆ విజయం అంతా వ్యక్తిగతమైన ఖాతాలో జమ చేసుకొన్నాడు. నీకు తెలియదు కానీ, నువ్వు రూపకల్పన చేసి తయారీకి సిద్ధంగా ఉన్న ఆ ఆరింటి బ్లూ ప్రింట్స్ మన ముఖ్య పోటీ దారుడైన నాగపూర్ సూపర్ మెగా సంస్థకి చేరాయి. పదిమందికి పైగా మన కర్మాచారుల్ని వారి సంస్థకి మన సంస్థ పంపింది. ఈ నిర్ణయం మన సంస్థ సదుద్దేశ్యంతోనే చేసిందనుకొంటాను!" "అరె, ఈ సంగతులేమీ నాకు తెలియలేదే! ఈ మధ్యన విజయకుమార్ ఏదో పనిమీద 15 రోజులు బయటకి వెళ్ళాడు. నువ్వు చెప్పిందే నిజమైతే బహుశా మంతనాలు జరపడానికి వెళ్ళాడనుకొంటాను. కానీ ఇది చాలా దారుణం. వాటి రూపకల్పన చెయ్యడంలో నేనెంతగానో శ్రమించాను. ఆ యంత్రాలు మన కంపెనీకి బ్రాండ్ నేమ్ గా నిలిచేవి. నన్ను కించపరిచే ఉద్దేశ్యంతో ఈ బదిలీ నువ్వే జరిపించావని అనుకొన్నాను కూడా! లేదా నా వలన నీ స్వప్రయోజనం ఏదో ఉందని నన్నీ బంధంలోకి లాగావనుకొన్నాను. లేదా కారణం నా బాస్ జెలసీ అనుకొన్నాను. ఇంతకీ బ్లూ ప్రింట్స్ మన దడి దాటాయన్న సంగతి నీకెలా తెలుసు?" "నీకు కాలేజీ రోజుల్నుంచీ ఇదే రోగం. నీ చదువులో నువ్వు మునిగిపోయావు. ఓ ఆటా, పాటా లేదు. ఇల్లూ, కాలేజీ తప్ప నీ చుట్టూ ఏం జరుగుతోందో నీకు తెలియదు. అందుకనే విజయకుమార్ నీ నాడితీరు పట్టుకొని నిన్నెప్పుడూ తన మాయదారి నీడతోనే కప్పేశాడు. నా స్వప్రయోజనం

గురించి కాదుకాని మన సంస్థ ప్రయోజనంకోసం నేను నిన్నిక్కడికి బదిలీ చెయ్యడానికి కొంత ప్రయత్నించిన మాట వాస్తవం. "మన రెండు జిల్లాలూ దేశానికి ధాన్యాగారాలు. ఇక్కడి ఎన్నో రైసు మిల్లులు చాలాపాతవి. రెండు చక్కెర మిల్లులున్నాయి. రెండు ఆయిల్ మిల్సు ఉన్నాయి. శీతలపానీయాల్ని తయారుచేసే సంస్థ ఉంది. నువ్వు వ్యవసాయ ఉపయుక్తమైన అత్యాధునికమైన యంత్రాలకి రూపకల్పన చెయ్యి. మన జిల్లాలలో ముందస్తుగా ప్రవేశపెడ్తే తర్వాత రాష్ట్రమంతా, దేశమంతా యంత్రాశ్వమేధం చేయొచ్చు. మెరికల్లాంటి ఇద్దరు యువకంప్యూటర్ ఇంజనీర్లని కూడా సమకూర్చాను. వారు మరో రెండు రోజుల్లో వచ్చి చేరబోతున్నారు. నీకోసం లేబొరెటరి భవనం నువ్వు వెళ్ళిన రైస్ మిల్ ప్రాంగణంలోనే నిర్మాణమౌతోంది. జిల్లాలలోని పదికి పైగా ఉన్నరైస్ మిల్స్ కీ, రెండు ఆయిల్ మిల్స్ కీ, మిగిలినవాటికీ నిన్నుపంపిస్తూ ఉంటాను. క్షేత్ర ప్రయత్నాలకి అంటే ఫీల్డ్ ట్రయిల్స్ కి కొంతమంది అంగీకరించారు. అటువంటి సహాయం మనకి చాలా అవసరమన్న సంగతి నీ లాంటి వాడికి తెలియంది కాదు. ప్రస్తుతం చిన్న తరహా వ్యవసాయ యంత్రసామగ్రిని నువ్వుపరిశీలిస్తే ఆయా రంగాల్లో ఆధునిక యంత్రకల్పనలు అతి సులువుగా చేయకలుగుతావు. ఏమంటావు?"

"నువ్వుచెప్పినమాటల్నిఆకళింపు చేసుకొంటున్నాను. ఇంకా చెప్పు."

"రామం, పారిశ్రామిక రంగంలో కూడా ఎంతోమంది గూఢచారులుంటారు. గూఢచర్యం అవసరం కూడా. మనకెన్నో ప్రణాళికలు తోస్తాయి. ఏదైనా ఒక ప్రణాళికకు మనం ఓ నా మాలు ప్రారంభించేసరికి మరెవరో అదే ప్రణాళికలో సీసపద్యం రచించే స్థాయిలో ఉంటే మనమా ప్రణాళికను చేబట్టకూడదు. పంజాబ్ లోని ఓ పెద్దకర్మాగారం నువ్వు రూపకల్పన చేసిన యంత్రాల వంటి యంత్రాల నిర్మాణం ప్రారంభించి అప్పుడే ఆర్నెలలైంది. అందుకని మనయజమాని నువ్వు రూపొందించిన ఆరు రూపకల్పనల్నీ నాగపూర్ సంస్థకి రెండు కోట్లకి అమ్మేసింది. వారికి వెంటనే యంత్రనిర్మాణం ప్రారంభించగల ఆర్థిక వనరులున్నాయి. మన కర్మచారులను పదిమందిని అక్కడి వారికి తర్ఫీదునివ్వడం కోసం మన సంస్థ పంపింది. ఆ రెండు కోట్లని వ్యవసాయరంగ ఆధునిక యంత్రనిర్మాణం కోసం కేటాయించింది. నువ్వు నాకు జవాబుదారీవి కావు. నీది సర్వ స్వతంత్రమైన ఉద్యోగం. నీ ఆరింటి రూపకల్పనలనీ అమ్మేయడం సంస్థ దృష్ట్యా నేరం కాదు. కానీ సృష్టికర్తవైన నీకు చెప్పకపోవడం మట్టుకు సభ్యత కాదు. అయినా సంస్థ కోసం శ్రమించేవాడు ఉద్యోగి. అంతమాత్రాన ఉత్పత్తిని అమ్మకూడదని ఎక్కడా లేదు కదా?"

"రామం, ఇంత చేసినవాడివి, మరో సహాయం చెయ్యి. రామవరం ప్లాంట్ లో కొత్తగా చేరిన ఒక ఇంజనీరిగ్ విద్యార్థి కుమార్ అని ఉన్నాడు. మెరికలాంటి యువకుడు.అతణ్ణి ఇక్కడికి బదిలీ చేయించు."


"వారం రోజుల్లో మన యజమాని ఇక్కడికి రాబోతున్నాడు. నీకెవరు కావాలో, ఏం కావాలో ఆయనకే చెప్పు. ఈ లోపుగా నువ్వు నేను చెప్పిన స్థావరాలకి వెళ్ళి చూసిరా. చాలా సంగతులు తెలుస్తాయి. వారందరితోటీ నేనెప్పుడో మాట్లాడి నీతో సహకరించమని చెప్పి వచ్చాను."

రామారావు విడతలు విడతలుగా వాటిని దర్శించి వచ్చాడు. సంస్థ యజమాని అనుకొన్నట్టుగానే వారం రోజుల తర్వాత వచ్చాడు. రామారావు ఓ రెండుపేజీల ప్రణాళిక అందించాడు. ఆఖరున అన్నాడు." నేను వ్యవసాయరంగ యంత్రాల పరిశీలన చేసి వచ్చాను. రెండు నెలల్లో మీకు ప్రోటో టైప్ (నమూనా) ఆధునిక యంత్రాలు తయారుచేయడానికి అవకాశముంటుంది. అయితే మార్కెటింగ్ చెయ్యడమే కాకుండా యంత్ర తయారీ విభాగం కూడా ఇక్కడే నెలకొల్పండి. స్థానికులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. మందిని నడిపించగల సత్తా కలిగిన రాజారావుకే ఆ బాధ్యతలు అప్పగించండి. మన సంస్థని విస్తరించడానికి మేమిద్దరం కాడెద్దుల్లా పనిచేస్తాం!" అన్నాడు.

( 46 వ పేజీ చూడండి )

# మీడియా మొఘల్ రామోజీ

వి. మధుసూదనరావు



రామోజీరావు గారంటే  ఈనాడు.
ఈనాడు అంటే రామోజీ రావు.
అంతగా మమేకమయ్యారు ఆయన.
పత్రికా రంగాన్ని 'ఈనాడుకు ముందు... ఈనాడు తర్వాత ' అని విభజించవచ్చు.
1974 ఆగస్టు 10న విశాఖపట్నం నుంచి ఈనాడు ప్రారంభమైంది.
పత్రికా రంగంలో ఇది కొత్త ఒరవడిని తీర్చిదిద్దింది. వార్తలు అందించడం-లో తన పత్రిక అందరికంటేముందుండాలని తలపోసిన రామోజీరావు గారు అందుకు ఎంతో శ్రద్ధ తీసు-కున్నారు. శ్రమ పడ్డారు. అలా అని ఏదంటే అది ప్రచురించలేదు.

ప్రామాణికం:

చాలామందికి ఈనాడు ప్రామాణికం. 'ఆ పత్రికలో మా వార్త వచ్చిందా?' అని అడుగుతుంటారు. ఈనాడులో వార్త వచ్చింది అంటే అది ప్రామాణికం. నిజానిజాలు నిర్ధారిం-చిన తర్వాత మాత్రమే రామోజీరావు గారు వార్త ప్రచురణకు అనుమతించేవారు. ఈటీవీ కూడా అంతే. ఈటీవీలో కూడా ఎక్కడా అశ్లీలత, అసభ్యతలకు తావు లేకుండా ప్రోగ్రాంలం ఉంటాయి.

కొత్తవారికి ప్రోత్సాహం:

రామోజీరావు గారు ఎందరో కొత్తవారిని వారిని జర్నలిస్ట్ లుగా ప్రోత్సహించారు. జర్నలిజం స్కూల్ ను స్థాపించి ఎందరినో జర్నలిస్ట్ లుగా తీర్చిదిద్దారు.

ఇప్పుడున్నజర్నలిస్ట్ లలో చాలామంది ఈనాడు నుంచి వచ్చిన వారే. అప్పటికే 15 ఏళ్ళ పాటు మీడియాలో ఉన్న 2004_2005లో ఈనాడులో పనిచేశాను. 2004లో మొదట ఎలక్ష-న్ సెల్ లో చేశాను. ఆ ఏడాది వినాయక చవితికి క్వాలిటీ సెల్ ఇన్ ఛార్జి ఎం.ఎన్.ఆర్. గారికి శు-భాకాంక్షలు పంపించాను. అది చూసి ఈనాడులో పనిచేయడానికి ఆయన నన్ను రమ్మన్నారు.

50 ఏళ్ళ ప్రయాణం...

1974 ఆగస్టు 10 నాటికి ఈనాడు ప్రారంభమై 50 ఏళ్ళు. రామో-జీరావు గారి అస్తమయంతో మీడియాలో ఒక శకం ముగిసింది.

**ఆయన ఔదార్యం :**

రామోజీరావుగారు వ్యాపారవేత్తగా కొందరికి అనిపించవచ్చు. కానీ ఆయన మానవతావాది. ఒక్క ఈనాడులోనే కాకుండా ఎన్నో వ్యవస్థలను నెలకొల్పి కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఆయన సంస్థలలో పనిచేసే ప్రతి ఒక్కరికీ నెలనెలా ఒకటో తేదీకి లేదా 31నాటికి ఖచ్చితంగా జీతాలు అందుతున్నాయి.

**మర్యాద _ మన్నన:**

రామోజీ గారు తనకంటే చిన్నవారికి కూడా ఎంతో మర్యాద _ గౌరవం ఇచ్చేవారు. ఓసారి నేను హైదరాబాదు ఈనాడు ఆఫీసుకు వెళ్ళినప్పుడు లిఫ్ట్ దగ్గరకు వెళ్ళాను. లోపల రామోజీరావు గారున్నారు. లోపలికి వెళ్ళేందుకు నేను కాస్త వెనకాడుతుంటే ఆయనే నన్ను లోపలికి రమ్మని పిలిచారు.

**క్రమశిక్షణ:**

క్రమశిక్షణకు, సమయపాలనకు మారుపేరు రామోజీరావు గారు. ఆ రెండింటినీ స్వయంగా తాను ఆచరించి చూపించారు. ఆ క్రమశిక్షణతోనే ఎన్నో విజయాలు సాధించారు. ఆయా రంగాల్లో శిఖరాలను అధిరోహించారు. తాము ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలనుకునే ఎందరికో ఆయన రోల్ మోడల్ గా నిలిచారు.

**ఫోటో మోజు లేదు:**

ఈనాడు తన సొంత పత్రిక అయినా కొన్ని దశాబ్దాల కాలం రామోజీరావు గారు పత్రికలో తన ఫోటో వేసుకోవడానికి ఇష్టపడలేదు. తన గురించి వార్తలూ వద్దనే వారు.

**నిరాడంబరంగా:**

ఎన్నో ప్రముఖ సంస్థలకు అధిపతి అయినా, కోట్లాది రూపాయలు ఉన్నా రామోజీరావు గారు చాలా నిరాడంబరంగా ఉండేవారు. నాకు తెలిసి ఆయన ఎన్నడూ సూటులో కనిపించలేదు. జీవితాంతం తెల్ల చొక్కా, తెల్ల ప్యాంటు మాత్రమే వేసుకున్నారు. రామోజీరావుగారి మరణం మీడియాకు తీరని లోటు. మీడియాతో ఆయన 50ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

---

# పరస్పరజ్ఞులు

(44 వ పేజీ తరువాయి )

ఆ తర్వాత ఏకాంతంలో సంస్థ యజమాని రాజారావుతో మాట్లాడి, "అతనికి బదిలీ సంగతి చెప్పినప్పుడు దాపరికం లేకుండా మనసులోని మాట చెప్పాడు. వెళ్లకతప్పదని చెప్పినప్పుడు అంతటి నిపుణుడైన మరెవరైనా అయితే వెంటనే రాజీనామా చేసేసేవాడు. ఒప్పుకొన్నాడూ అంటే, అతనికి ఈ సంస్థతో గాఢమైన అనుబంధం ఏర్పడిపోయిందని నాకు తెలిసిపోయింది. ఇక్కడికి వచ్చిన తర్వాత నువ్వేలా అతన్ని పూర్తిగా మార్చావో అవగతమౌతోంది. నీ స్నేహితుడిది చాలా గొప్ప మనసు రాజా." అన్నాడు.

"అతగాడి పేరు రామారావు మరి!" అన్నాడు రాజారావు.

# మీరేమంటారు?



పున్నామ నరకం నుండి
తప్పించు వారధులని భ్రమసి
కొడుకుల కోసం కోరి నోస్తారెన్నో
నోములు
బ్రతికుండగానే కొరివి పెట్టే కొ-
డుకులున్న ఈ లోకంలో....
సనాతన మన భారతీయ
సంస్కృతి లో పురాణ ఇతిహాసా-
లలో
వాస్తవిక సమాజ దృక్కోణం లో
నిరంతరం మనకు అద్దం పడు-
తున్న ఎందుకో
ఇంతటి తాపత్రయం కొడుకుల పై....!!?
ఆడపిల్ల పుడితే చాలు
అయ్యో! ఆడపిల్లా.. అంటూ సాగదీస్తారెందుకో!
అబ్బాయి అనుకున్నాం కానీ అమ్మాయి పుట్టిందంటూ
తేలికపర్చు మాటలు నిట్టూర్పులెన్నో కన్నోళ్ళ మనస్సులో అయిన వాళ్ళ నోళ్లలో!
నూరుమంది కౌరవులను కన్న ధృతరాష్ట్రుడు ఏం సద్గతులు పొందాడు వారి వల్ల??
అసలు కొడుకులే లేని శుకమహర్షి అద్భుతంగా మోక్షం సాధించలేదా!?
ప్రకృతికి ప్రతిరూపమైన స్త్రీ మూర్తి ఆదిశక్తి అంశ అంటూ
ప్రసంశించబడ్డ స్త్రీ మూర్తి మాతృదేవోభవ అంటూ అగ్రస్థానంలో నిలబెట్టిన స్త్రీ మూర్తి కి
ఎక్కడో చోట పరాభవం మాత్రం తప్పడం లేదు
ఆడపిల్ల అంటే అంత అలుసా? ఇకనైనా మారాలి ఈ సమాజం
నీవంశాంకురమని మురిసి తెగ సంబరపడనేల!
మరో అమ్మ కన్న ఆడపిల్ల నీ గడపలో కాలుమోపాకే కదా
నీవంశం అంకురందాల్చి వృద్ధి చెందేది
ఇప్పుడు చెప్పండి ఏది పున్నామ నరకం?
మీరేమంటారు నేస్తం ఔనంటారా! కాదంటారా! ????


రచన: గుండాల గీతామహాలక్ష్మి

# మన తెలుగు భాష

తుమ్మూరి రాంమోహనరావు



| | | | | |
|---|---|---|---|---|
| అ | ✓ | తలకట్టు | talakaTTu | క |
| ఆ | ా | దీర్ఘము | dIrghamu | కా |
| ఇ | ి | గుడి | guDi | కి |
| ఈ | ీ | గుడి దీర్ఘము | guDi dIrghamu | కీ |
| ఉ | ు | కొమ్ము | kommu | కు |
| ఊ | ూ | కొమ్ము దీర్ఘము | kommu dIrghamu | కూ |
| ఋ | ృ | ఋత్వము | rutvamu | కృ |
| ౠ | ౄ | ఋత్వదీర్ఘము | rutva dIrghamu | కౄ |
| ఎ | ె | ఏత్వము | Etvamu | కె |
| ఏ | ే | ఏత్వ దీర్ఘము | Etva dIrghamu | కే |
| ఐ | ై | ఐత్వ ము | eitvamu | కై |
| ఒ | ొ | ఓత్వము | Otvamu | కొ |
| ఓ | ో | ఓత్వ దీర్ఘము | Otva dIrghamu | కో |
| ఔ | ౌ | ఔత్వ ము | outvamu | కౌ |
| అం | ం | సున్న | sunna | కం |
| అః | ః | విసర్గ | visarga | కః |




గుణింతాలు రాగానే రెండక్షరాల పదాలు , మూడక్షరాల పదాలు ,ముందు సులభంగా ఉండి బాగా తెలిసిన వాటిని నేర్పించడం జరుగుతుంది. అది, ఇది , వాడు , వీడు, తాడు, పాము , వంటి రెండక్షరాల పదాలు ,

అరక , అమల, అటక,అతడు, అరుగు, ఆట,ఆవు, ఆమె , ఇసక, ఇటుక, ఇరుకు, ఈగ, ఈల, ఉడుత, ఊయల ఇలా అన్ని అచ్చులతో మొదలయ్యే మూడక్షరాల పదాలు, ఆ తరువాత హల్లులతో మొదలయ్యే పదాలు :

కమల, కలము , గంప, పండుగ , రసము , వంకాయ, టెంకాయ , మామిడి వంటి పదాలు బాగా రాయడం అలవాటు చేసిన తరువాత ఒత్తులను పరిచయం చేయడం అవి కూడా ఇలాగే అభ్యాసం చేయించడం ప్రాథమిక దశలో జరుగుతుంది. అచ్చులకు ఉన్నట్టే హల్లుల ఒత్తుల గురించి తెలియజెప్పి నేర్పించవలసి ఉంటుంది.

ఇలా ఒత్తులతో ఉండే పదాలు అమ్మ,అక్క, అన్న, నాన్న వంటి బాగా తెలిసిన పదాలతో మొదలు పెట్టి మెల్లగా అన్ని రకాల పదాలు ఏది చెబితే అది రాసేట్టు, ఏది చూపితే అది టక్కున చదివేట్టు చేయగలిగితే చాలు భాష ఒంట బడతుంది. ఇక్కడే బాగా శ్రద్ధ వహించ వలసిన అవసరం ఉంది . ఇలా పదాలు ఏకా-క్షర పదాలనుండి బహుళాక్షరాల పదాలు అర్థయుక్తంగా నేర్పించడమే భాష న్వడానికి బలమైన పునాది అవుతుంది.

(సశేషం)

# ఒత్తులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| క | - | ్క | మ | - | ్మ |
| గ | - | ్గ | య | - | ్య |
| చ | - | ్చ | ర | - | ్ర |
| జ | - | ్జ | ల | - | ్ల |
| ట | - | ్ట | వ | - | ్వ |
| డ | - | ్డ | శ | - | ్శ |
| త | - | ్త | ష | - | ్ష |
| ద | - | ్ద | స | - | ్స |
| న | - | ్న | హ | - | ్హ |
| ప | - | ్ప | ళ | - | ్ళ |
| బ | - | ్బ | ఱ | - | ్ఱ |



# ఒత్తులు – వర్గీకరణ

రూపాంతరం పొందే ఒత్తులు - 8. అవి

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| క | త | న | మ | య | ర | ల | వ |
| ్క | ్త | ్న | ్మ | ్య | ్ర | ్ల | ్వ |

తలకట్టు పోయి ఒత్తులుగా మారే అక్షరాలు - 20. అవి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| గ | ఘ | చ | ఛ | ఝ | ట | ఠ | డ | ఢ | థ |
| ్గ | ్ఘ | ్చ | ్ఛ | ్ఝ | ్ట | ్ఠ | ్డ | ్ఢ | ్థ |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ద | ధ | ప | ఫ | భ | శ | ష | స | హ | ళ |
| ్ద | ్ధ | ్ప | ్ఫ | ్భ | ్శ | ్ష | ్స | ్హ | ్ళ |

రూపం మార్పు చెందని ఒత్తులు - 7. అవి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఖ | ఙ | జ | ఞ | ణ | బ | ఱ |
| ్ఖ | ్ఙ | ్జ | ్ఞ | ్ణ | ్బ | ్ఱ |

RNI No. TELTEL/2011/39497 JUNE 2024 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st June Date of Posting:8th June







Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com
www.chaitanyam.net, Printed at Planographers,5-8-300, ChiragAliLane,Abids,Hyderabad-500001

# తెలంగాణ... పదేండ్ల పండుగ

**నవ శకానికి నాంది పలుకుతూ...**

**11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజా తెలంగాణ.**

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**జూన్ 2, 2024**




**జయ జయహే తెలంగాణ**
**జననీ జయ కేతనం...**

**గౌరవ ముఖ్యమంత్రి**

## శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే

ఉ. 09:30 గంటలకు **గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించుట,**

ఉ. 10:00 గంటలకు **పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ మరియు గౌరవ వందన స్వీకారం.**

**కార్యక్రమాలు**

అంబరాన్నంటే సంబురాలు:

ట్యాంక్ బండ్ పై సాయంత్రం 5 గంటల నుండి ఉత్సవాలు ;
లేజర్ షో, ఫైర్ వర్క్స్, కార్నివాల్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు,

**అందరూ ఆహ్వానితులే...**

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం